# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- ఎన్నికల్లో అమెరికా సాయంపై ఈడీ విచారణ
- 'మహా' కూటమి నుంచి తప్పుకోనున్న షిండే?
- త్వరలో భారత్‌పై ప్రతీకార సుంకాలు: ట్రంప్
- ఇన్ని డీఏలు ఎక్కడా పెండింగ్‌లో లేవు: టీజీవో
- కాలేజీకి డుమ్మా కొడితే ఇంటికే ఫోన్!

-లోపలి పేజీల్లో..


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 23.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 259 ‖ వెల (Price) రూ.8.00


ఆదివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 6-21. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి పగలు 1-56 వరకు. నక్షత్రం: మూల సాయంత్రం 6-42 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-02 నుంచి సాయంత్రం 6-42 వరకు, పునర్ వర్జ్యం: తెల్లవారుజామున 4-25 నుంచి మర్నాడు ఉదయం 6-02 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-52 నుంచి సాయంత్రం 6-19 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-46 నుంచి సాయంత్రం 5-33 వరకు. అమృతకాలం: పగలు 12-01 నుంచి పగలు 1-42 వరకు.



సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు వెళ్తున్న రెస్క్యూ టీం

# కుప్పకూలిన కాంగ్రెస్ ప్రాజెక్టు


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో భారీ ప్రమాదం

### మట్టిదిబ్బలు, కాంక్రీట్ పెచ్చుల కుప్పల కింద చిక్కుకుపోయిన 8 మంది ఉద్యోగులు, కార్మికులు

### ప్రాణాలు అరచేత పట్టుకొని బయటపడ్డ 42 మంది

### గాయపడినవారికి జెన్‌కో దవాఖానలో చికిత్స




ఉమ్మడి రాష్ట్రంలో దశాబ్దాల కిందట కాంగ్రెస్ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) టన్నెల్‌లో శనివారం భారీ ప్రమాదం జరిగింది. 42 ఏండ్ల కిందట అంకురార్పణ చేసిన ఈ ప్రాజెక్టు పనులు 2006లో మొదలై అడపాదడపా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పనులను పునఃప్రారంభించిన నాలుగు రోజులకే నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగం కుప్పకూలింది. శనివారం ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు టన్నెల్ లోనికి వెళ్లగా 8:30 గంటల ప్రాంతంలో 14వ కిలో మీటర్ వద్ద పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది.

**ఈ ఘోర ప్రమాదం నుంచి 42 మంది ప్రాణాలతో బయటపడగా, 8 మంది ఉద్యోగులు, కార్మికులు మట్టిదిబ్బల కింద చిక్కుకుపోయారు.**

వారిని కాపాడేందుకు కంపెనీ ఉద్యోగులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సిబ్బంది చిక్కుకున్న ప్రాంతంలో మట్టి దిబ్బలు, కాంక్రీట్ పెచ్చులు, భారీగా నీళ్లు చేరడంతో అక్కడికి వెళ్లడం రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. వారిని సురక్షితంగా ఉంచేందుకు బయటి నుంచి ఆక్సిజన్ సరఫరా కొనసాగిస్తున్నట్టు అధికారయంత్రాంగం వెల్లడించింది.

**టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న సిబ్బంది వీరే..**
మనోజ్‌కుమార్, శ్రీనివాస్, సందీప్ సాహు, జట్కాస్, సంతోష్ సాహు, అను సాహు, సన్నీ సింగ్, గుర్‌ప్రీత్ సింగ్

- శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో 3 మీటర్ల మేర కూలిపోయిన పైకప్పు
- టన్నెల్‌లోని 14వ కి.మీ. వద్ద ఘటన
- సిబ్బందిని బయటకు రప్పించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు
- లోపలికి వెళ్లేందుకు రెస్క్యూ టీంకు అడ్డంకిగా మారిన మట్టిదిబ్బలు, నీళ్లు
- మంత్రులు ఉత్తమ్, జూపల్లి పర్యవేక్షణ
- తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తాం
- సీఎం రేవంత్‌కు ప్రధాని మోదీ ఫోన్
- ఘటన, సహాయక చర్యలపై ఆరా › 2

### నిమిషం లేటైనా చనిపోయేవాళ్లం



టన్నెల్‌లోకి అందరం పనులకు వెళ్లినం. నీళ్లు వస్తున్నయి. నేను క్యాబిన్‌లో ఫోన్ పెట్టిపోదామని వచ్చిన. పెద్ద శబ్దం వచ్చింది. అందరూ బాగోబాగో అని అరుస్తున్నరు. నాముందు ఇంకో అతను కిందపడ్డడు. పైకి లేవడానికి రావట్లేదు. నేను అతని దగ్గరికి వెళ్లి, నావద్ద ఉన్న వాటర్ బాటిల్ నుంచి నీళ్లు తాగించి చేతులు పట్టి పైకి లాగిన. పైపు ద్వారా బయటకు పంపించిన. అందరం భయంతో పరుగులు తీసినం. మా వెనుక నీళ్లు భారీగా వచ్చేస్తున్నయి. మూడు కిలోమీటర్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీసినం. చివరికి బతికి బయటపడ్డం. నిమిషం లేటైనా మేమంతా సచ్చిపోయేటోళ్లం.

-అల్లావుద్దీన్, ప్రత్యక్ష సాక్షి

## 8 మీటర్లు.. 8 మంది!

### డెత్‌జోన్‌గా మారిన షియర్ జోన్

- 'భారాన్ని' అంచనా వేయడంలో వైఫల్యమా?
- రెండు రోజులుగా మట్టి పడటాన్ని గుర్తించిన సిబ్బంది › 2
- క్రమంగా అది పెద్దదై రింగ్ ఫెయిల్‌కు దారితీసిందా?
- చారిత్రక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో తొలిసారి విషాదం
- పైకప్పు కూలడం వెనుక సాంకేతిక కారణాలపై విస్తృత చర్చ



## ప్రమాదానికి రేవంత్‌దే బాధ్యత

కాంట్రాక్టర్‌ను రక్షించేందుకు యత్నాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 3

### కాంగ్రెస్ అసమర్థ పాలన వల్లే ప్రమాదం

ఎన్డీఎస్ఏతో విచారణ జరిపించాలి: హరీశ్‌రావు

**పనులు మొదలుపెట్టగానే ప్రమాదమా?.. కవిత ఫైర్**



## ఉత్తరాఖండ్‌లో 41 మంది సేఫ్

2023 ఉత్తరకాశీ ఘటనలో కాపాడిన రెస్క్యూ టీమ్స్

'ఎస్ఎల్‌బీసీ' టన్నెల్లో చిక్కుకున్న 8 మంది రక్షణ చర్యల్లో వేగం లేకపోవడంపై నిపుణుల అసంతృప్తి › 2

చిత్తశుద్ధితో కాపాడవచ్చని సోషల్‌మీడియాలో పోస్టులు




## త్వరలో నీరాకేఫ్ ఎత్తివేత?

**హోటల్‌గా మార్చేందుకు టూరిజం శాఖ ప్రయత్నాలు**

**గౌడన్నల ఆత్మగౌరవ పతాకకు తీవ్ర అవమానం**




- కేఫ్ ఖాళీ చేయాలని త్వరలో నోటీసులు?
- అగ్రకుల వర్గానికి ధారాదత్తం దిశగా యత్నం
- నిర్వహణను గాలికి వదిలేసిన ఎక్సైజ్ శాఖ
- ఇష్టారీతిన టూరిజం శాఖ ఎండీ వ్యవహారం
- ఏడాదైనా కేఫ్ వైపు కన్నెత్తి చూడని మంత్రి

› 10

## నన్ను విలన్‌లా చూస్తున్నరు



కాంగ్రెస్ పార్టీ బీసీ నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు › 10

కర్ర పట్టుకొని కాపాడుకుంటరో..మౌనంగా ఉండి నష్టపోతరో మీ ఇష్టమంటూ నిష్ఠూరం


ఇతర అంశాల్లో విభేదించినా.. కులగణనలో సహకరించాలని నేతలకు సీఎం అభ్యర్థన

## అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య




పెట్టుబడి కోసం 5 లక్షల అప్పు › 7

తీర్చే దారిలేక బలవన్మరణం.. మానుకోట జిల్లాలో విషాదం




### ఇసుక క్వారీల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

28 వరకు గడువిచ్చిన టీజీఎండీసీ › 6

### బాబోయ్ గురుకులం

ప్రవేశాలకు విద్యార్థుల అనాసక్తి

5వ తరగతిలో తగ్గిన దరఖాస్తులు

కాంగ్రెస్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యంతో మసకబారిన గురుకులాల ప్రభ › 10

